బేబీ పాండ్‌ను నిర్మించాలని వినతి


గ్రేటర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్: దూద్‌బౌలిలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి బేబీ పాండ్‌ను నిర్మించాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. దీనికి వెంటనే స్పందించిన కమిషనర్ దూద్‌బౌలిలో బేబీ పాండ్ నిర్మించడానికి అనుకూలమైన స్థలం ఉంటే చూపించాలని సూచించారన్నారు. స్థలం చూపించిన వెంటనే బేబీ పాండ్ నిర్మించాలని ఆయన అధికారులని ఆదేశించారన్నారు.

నేడు దూద్‌బౌలి మండపం వద్ద సేవా కార్యక్రమాలు

దూద్‌బౌలి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు దూద్‌బౌలిలోని టీం (జేవీహెచ్‌ఎఫ్) వినాయక మండపం ఆధ్వర్యంలో ఓ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. చదువుకు నోచుకోని పేద విద్యార్థులను ఎంపిక చేసి విద్యార్థులకు ఒక ఏడాది పాటు స్కూల్ ఫీజుల నిమిత్తం రూ.20 వేలు చొప్పున 25 మందికి ఫీజు కేటాయింపు. 300 మంది పేద కుటుంబాలను ఎంపిక చేసి వారికి రూ.1500 విలువైన రేషన్ కిట్‌ను పంపిణీ చేయనున్నారు. ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఒక ఆలయానికి సంవత్సరానికి రూ.50 వేలు అందించనున్నట్లు..వైద్యానికి నోచుకోని పేదలకు రూ.లక్ష అందించనున్నట్లు టీం జేవీహెచ్‌ఎఫ్ ప్రతినిధులు తెలిపారు. పేదలకు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో తమ వినాయక మండపం ఆధ్వర్యంలో ఈ సంవత్సరం రూ.11 లక్షలు పేదలకు ఖర్చు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ మండలం డీసీపీ స్నేహమేరాతో పాటు బీజేపీ నాయకుడు ఉమా మహేందర్, శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ శశిరేఖ తదితరులు పాల్గొననున్నారన్నారు.

మాలలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి


మాట్లాడుతున్న పబ్బతి శ్రీకృష్ణ

సుల్తాన్‌బజార్: మాల సామాజిక వర్గంను అణచివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ విమర్శించారు. శనివారం హదర్‌గూడలోని ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. షమీమ్ అక్తర్ కమిటీ ఇచ్చిన ఆధారంగా ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా లేనందునా మాలలకు 10 శాతం రిజర్వేషన్ల కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాల సామాజిక వర్గానికి అన్యాయం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు గ్రేటర్ అధ్యక్షుడు ఎల్.గిరిజా శంకర్, నేతలు సురేష్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు.. ఎన్నాళ్లీ అవస్థలు ?

నత్తనడకన అభివృద్ధి పనులు
రోడ్డు మధ్యలో భారీ గుంతలతో ట్రాఫిక్ తిప్పలు
ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

గోల్కొండ: సుదీర్ఘకాలంగా జరుగుతున్న పనులతో ప్రజలే కాకుండా వ్యాపారులు లబోదిబోమంటున్నారు. ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. భారీ తవ్వకాల కారణంగా ట్రాఫిక్ కూడా ప్రతినిత్యం జామ్ అవుతోంది. రోడ్డు మధ్యలో గుంతల కారణంగా వాహనాలు, బస్తీలు కాలనీల సందులలోంచి చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఎండి లైన్స్ చౌరస్తా నుంచి నేరుగా టోలిచౌకీ చౌరస్తా రావాంటే పట్టుమని ఐదు నిమిషాలు కూడా పట్టదు. కిలో మీటరు దూరంలో గల టోలిచౌకీ చౌరస్తా రోడ్డు తవ్వకాల కారణంగా 15 నిమిషాలు పడుతుంది. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా తాము తీవ్రంగా నష్టపోతున్నామని టోలిచౌకీ, అక్బర్‌పురా, ఎండిలైన్స్ తదితర ప్రాంతాల్లోని చిరువ్యాపారులు అంటున్నారు. బావికంటే లోతుగా తవ్వి పైప్‌లైన్లు వేస్తుండడంతో భారీ మట్టికుప్పలు రోడ్లపై ఉంటున్నాయి. ఈ కారణంగా ఆ ప్రాంతంలో నేరుగా రాకపోకలు సాగించే అవకాశం లేకుండాపోతుంది.

ప్రతినిత్యం ప్రమాదాలు..

భారీ గుంతలు ఉన్న ప్రాంతాల్లో వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఈ విధంగా వాహనాలు బస్తీలు, కాలనీల అంతర్గత గల్లీల నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. దీన్ని వల్ల రోడ్డు దెబ్బతిని ద్విచక్ర వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికులు సైతం ఎన్నడూ లేని విధంగా తమ ఇళ్ల ముందు పెద్దసంఖ్యలో వాహనాలు వస్తుండడంతో దుమ్మూధూళి తమ ఇళ్లల్లోకి వస్తుందని వాపోతున్నారు. పనులను సత్వరమే పూర్తి చేసి రోడ్లకు మరమ్మతులు చేయాలని ఒవైసీ కాలనీ, అక్బర్‌పురా, ఎండిలైన్స్, పాత మిలట్రీ క్వాటర్స్ వారు అధికారులను కోరుతున్నారు. గతంలో టోలిచౌకీ-టూంబ్స్ చౌరస్తా వద్ద భారీ పైప్‌లైన్ పనులు జరిగాయి. సుమారు రెండేళ్ల పాటు ఆ పనులు జరిగాయి. గతేడాది ప్రమాదవశాత్తు ఓ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి భారీ గుంతలో పడి ప్రాణాలు కోల్పోయాడు. ఇంతా జరుగుతున్నా అధికారులు పనులు వెంటవెంటనే పూర్తి చేయించడం లేదని పలువురు అంటున్నారు.


ఎండిలైన్స్-అక్బర్‌పురా రోడ్డుపై..


ఎండిలైన్స్-టోలిచౌకీ రోడ్డు మధ్యలో భారీ గుంత

రోగాల బారినపడుతున్నాం..



రోడ్డు అధ్వానంగా మారడంతో దుమ్మూధూళి ఇళ్లల్లోకి వస్తోంది. ఈ కారణంగా రోగాల బారినపడుతున్నాం. ముఖ్యంగా రాత్రి పూట నిద్ర కరువు అవుతోంది. మెయిన్ రోడ్డు నుంచి కాకుండా వాహనాలు బస్తీల అంతర్గత రోడ్ల నుంచి తిరుగుతూ వెళ్తున్నాయి. ఈ కారణంగా ఇంటి తలుపులు, కిటికీలు బంద్ ఉంచినా నిద్రపట్టడం లేదు.

– అశోక్‌కుమార్, అక్బర్‌పురా

వ్యాపారాలు దెబ్బతింటున్నాయి..



రోడ్లపై భారీ గుంతల కారణంగా మా షాపునకు ఎవరు రావడం లేదు. ఇతర చిరు వ్యాపారుల పరిస్థితి కూడా అధ్వానంగా తయారయ్యింది. పిల్లలు, మహిళలు ఎక్కువగా వస్తువులు కొనడానికి వస్తుంటారు. అయితే పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించడం, రోడ్డు మధ్యలో గుంతలు ఉండడంతో వారు వారి ఇళ్లకు సమీపంలో ఉన్న షాపులకు మాత్రమే వెళ్తున్నారు. దీని కారణంగా గతేడాదిగా నా వ్యాపారం పూర్తిగా దెబ్బతింది. అధికారులను పనులను ప్రతినిత్యం పర్యవేక్షిస్తూ సత్వరమే పూర్తి చేయించాలి.

– జనార్దన్, వ్యాపారి, టోలిచౌకీ

108 అడుగుల పంచముఖ హనుమాన్ కోసం శిలాపూజ


పూజల్లో రాహుల్‌దాస్ బాబాతో ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి, సంజీవరెడ్డి

లంగర్‌హౌస్: ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా నల్లని ఏకశిలా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటులో తమకు అవకాశం కలగడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, సంజీవ రెడ్డి అన్నారు. లంగర్‌హౌస్ త్రివేణి సంగం ఒడ్డున 108 అడుగుల ఎత్తుతో నల్లని ఏకశిలా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కొన్ని సంవత్సరాలుగా పరిశీలన జరుగుతుంది. వరంగల్ వద్ద ఇందుకోసం ఏకశిలా లభించడంతో అక్కడ శనివారం పూజలు నిర్వహించారు. పీఠాధిపతి 1008 రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన హోమం, శిలా పూజలలో ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఈ పూజల్లో ప్రముఖ సంఘ సేవకులు రాజు వస్తాద్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, ఇంద్రసేనా రెడ్డి, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్‌కు పెరుగుతున్న క్రేజ్


జూనియర్ ఫుట్‌బాల్ ప్లేయర్స్‌తో మహ్మద్ నజీబ్ తదితరులు

గోల్కొండ: హై స్కూల్ స్థాయి విద్యార్థుల్లో ఫుట్‌బాల్‌పై క్రేజ్ పెరుగుతుందని పీస్ ఫోర్స్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ నజీబ్ అన్నారు. గోల్కొండ మండలానికి చెందిన వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన జూనియర్ క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని శనివారం ఆయన గోల్కొండ ఒవైసీ గ్రౌండ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒవైసీ ఫుట్‌బాల్ గ్రౌండ్ నేడు ఔత్సాహిక ఫుట్‌బాల్ క్రీడాకారులకు అత్యాధునిక శిక్షణ కేంద్రంగా మారిందన్నారు. ఇటీవలే ముగిసిన జూనియర్ సుబ్రోతోకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో కూడా గోల్కొండకు చెందిన జూనియర్ స్థాయి క్రీడాకారులకు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ సఫ్దర్ పాషా తదితరులున్నారు.

'మెథడిస్ట్'లో విద్యార్థులతో ప్యానల్ చర్చ


కళాశాల స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ హోస్ట్స్ ప్యానల్

అబిడ్స్: మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాల ఐఈఈఈ సెన్సార్స్ కౌన్సిల్ ఎస్‌బీ చాప్టర్, ఈఈఈ విభాగంతో కలిసి కళాశాల సెమినార్ హాల్‌లో సెన్స్ బియాండ్ అప్లికేషన్స్ ఆఫ్ సెన్సార్స్ అండ్ ఫ్యూచర్ టెక్నాలజీస్ అనే శీర్షికతో ప్యానల్ చర్చను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రభు జి బెనకోప్, డైరెక్టర్ ప్రొఫెసర్ లక్ష్మీపతిరావు, ఈఈఈ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ మస్తానమ్మ, ఐఈఈఈ ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్ పి.రజనికాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెన్సారీ చారెడ్ అనే అంటరాక్టివ్ ఐస్ బ్రేకర్‌ను ప్రదర్శించారు. ప్యానల్ చర్చలో బిట్స్ పిలానీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ రాఘవేంద్ర కిషోర్‌పాల్ సెన్సార్ మెటీరియల్స్ వినూత్న డిజైన్ల గురించి మాట్లాడారు. టెక్సోహోమ్‌లోని రీసెర్చ్ అండ్ అకాడమిక్ కో ఆర్డినేటర్ మంజులత వేలూరి అకాడమిక్ రీసెర్చ్ అండ్ రియల్ వరల్డ్ అప్లికేషన్స్ ఆఫ్ సెన్సార్స్ గురించి మాట్లాడగా ఐఐటీ హైదరాబాద్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కపిల్ జైస్వాల్ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఈఈఈ సెన్సార్స్ కౌన్సిల్ చాప్టర్, ఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ టీం విద్యార్థులు పాల్గొన్నారు.

సంతోష్‌నగర్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



సంతోష్‌నగర్: ప్రజలకు తాము ఉన్నామంటూ భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ అన్నారు. మిలాద్-ఉన్-నబీ, వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని సంతోష్‌నగర్ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కలిసి శనివారం స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ మోయిన్ బాగ్, ఈదిబజార్, రక్షాపురం, ఆర్ఎన్ కాలనీ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది, ఆర్ఏఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్వయం పాలన దినోత్సవం



గోల్కొండ: కళాశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించడం వల్ల విద్యార్థినులలో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని రిసాలబజార్‌లోని బీజేఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.మాధవి అన్నారు. శనివారం కళాశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థినులు అధ్యాపకులుగా మారి తమదైన శైలిలో పాఠాలు బోధించారు. అత్యుత్తమంగా అధ్యాపకుల పాత్రలు పోషించిన వారికి ఆమె బహుమతులు ఇచ్చి ప్రశంసించారు.

ముగిసిన క్రీడా దినోత్సవం


క్రీడా జ్యోతి వెలిగిస్తున్న ప్రిన్సిపాల్ స్వాతి

గోల్కొండ: మెహిదీపట్నం శ్రీ చైతన్య పాఠశాలలో వారం రోజులుగా జరుగుతున్న క్రీడా దినోత్సవం శనివారం ముగిసింది. ప్రసిద్ధ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని శ్రీ చైతన్య స్కూల్స్ మెహిదీపట్నం జోన్ ఏజీఎం కృష్ణ అన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నదే తమ ఆశయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.స్వాతి, కో ఆర్డినేటర్ జనార్దన్, డీన్ మల్లేష్, ఇన్‌చార్జ్‌లు బాలరాజు, ఆంజనేయులు, పల్లవి, హరిమిత్‌సింగ్, పీఈటీ కృష్ణ, అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రమణీయం.. అనన్య కూచిపూడి నృత్యం



గన్‌ఫౌండ్రీ: ప్రముఖ నృత్య శిక్షణాలయం అభినయ దర్పణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య గురువు ఓలేటి రంగమణి శిష్యురాలు అనన్య పొల్సాని కూచిపూడి ఆరంగేట్రం శనివారం రవీంద్రభారతిలో కనుల పండువగా జరిగింది. గణపతి కీర్తన భామా కలాపం, థిల్లాన, జ్వలి, సింహనందిని, మయూర కవుత్వం వంటి పలు అంశాలపై చక్కటి హావాభావాలతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, శాంతా బయోటిక్ వ్యవస్థాపకులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కేఐ.వరప్రసాద్‌రెడ్డి, నాట్య తరంగిని వ్యవస్థాపకులు, పద్మ భూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ రాజా రాధారెడ్డి మాట్లాడుతూ..విదేశాల్లో విద్యను అభ్యశిస్తూ శాస్త్రీయ సంగీత కళలను అభ్యసించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ శోభారాజు, తల్లిదండ్రులు బీజేపీ జాతీయ నాయకుడు పి.మురళీధర్‌రావు, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలను సందర్శించిన కొత్వాల్


వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీపీ

చార్మినార్: నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సంబంధిత పోలీసు అధికారులతో కలిసి శుక్రవారం రాత్రి పాతబస్తీలోని గణేష్ మండపాలను సందర్శించారు. ఆయా మండపాల వద్ద కొనసాగుతున్న బందోబస్తుతో పాటు పూజలను సైతం ఆయన స్వయంగా పరిశీలించారు. పలు మండపాల వద్ద వివరాలను సంబంధిత నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. గణేష్ మండపాల వద్ద ఉన్న నిర్వాహకులతో వలంటీర్లతో మాట్లాడారు. ఆయా మండపాల వద్ద భద్రతను పరిశీలించి తగు సూచనలు చేశారు. పలు మండపాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా, ట్రాఫిక్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, సౌత్‌జోన్ పరిధిలోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సిటీ కాలేజీ ఫిజిక్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



క్షేత్రస్థాయి పర్యటనలో విద్యార్థులు

చార్మినార్: సిటీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన 50 మంది స్టాండర్డ్ క్లబ్ విద్యార్థులు జీడిమెట్ల, హైదరాబాద్‌లోని శ్రిష్టి ఎలక్ట్రికల్స్ పరిశ్రమను సందర్శించారు. ఈ క్షేత్ర పర్యటనను స్టాండర్డ్ క్లబ్ మెంటర్ డాక్టర్ వై.వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రమాణాల బ్యూరో (బీఐఎస్), హైదరాబాద్ శాఖ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బాల భాస్కర్ మాట్లాడుతూ.. భౌతికశాస్త్ర విద్యార్థుల కోసం పరిశీలనాత్మక విద్య అత్యంత ముఖ్యమన్నారు. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ..సైద్ధాంతిక జ్ఞానాన్ని ప్రాయోగిక దృక్పథంతో అనుసంధానించడం భౌతికశాస్త్ర విద్యలో తప్పనిసరి అంశమని పేర్కొన్నారు. పర్యటనలో భౌతిక శాస్త్ర అధ్యాపకులు పి.ఆర్.రతన్‌కుమార్ పాల్గొన్నారు.

కళలు, సంస్కృతిని పరిరక్షించుకోవాలి


కళాకారులతో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

గన్‌ఫౌండ్రీ: కళలు, సంస్కృతిని పరిరక్షించుకోవాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ప్రముఖ నృత్య శిక్షణాలయం దీపాంజలి సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత దీపికారెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలను శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో మన శాస్త్రీయ సంగీత కళలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత ఇ.సుచిత్ర, కిషన్‌రెడ్డి సతీమణి కావ్య కిషన్‌రెడ్డి, పలువురు నాట్య గురువులు పాల్గొన్నారు.


షేక్‌పేట్‌లో మంత్రి వివేక్‌ను సన్మానిస్తున్న అందె వెంకటేశ్వర్‌రావు


భూలక్ష్మమ్మ ఆలయంలో.. జగపతి శేఖర్


మేకలబండ శ్రీ భగత్‌సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


శ్రీ సిద్దేశ్వర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


సంతోష్‌నగర్ బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


మహేష్‌నగర్‌లో.. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్


గుడిమల్కాపూర్‌లో.. దేవర వంశీ తదితరులు


శంకర్‌నగర్‌లో..నందుగౌడ్, సంతోష్ తదితరులు

వక్రతుండాయ వందనం

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వాడవాడల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. పలు ప్రాంతాల్లో మండపాల నిర్వాహకులు అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు గణనాథుడి మండపాల వద్ద వెళ్లి వినాయకుడిని దర్శించుకున్నారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


హనుమాన్‌టేక్డీలో..ఆర్.ఎ.వినోద్, చంద్రమోహన్ యాదవ్ తదితరులు


శివ్‌బాగ్ గణేష్ మండపం వద్ద అన్నదానం


అబిడ్స్ చిరాగల్లీ లేన్‌లో..మమతాగుప్తా, సంతోష్‌గుప్తా


అమరజ్యోతి అసోసియేషన్ గణేష్ మండపంలో దేవర శ్రీనివాస్ తదితరులు


లంగర్ హౌస్ పెన్షన్ పురలో.. కాంత అజయ్ ప్రభు, సాయినాథ్ గౌడ్


అశోక్‌బజార్‌లో..ముత్యాల గోవిందరాజ్, బజ్జుగోప్, పప్పుమాత్రే


ఛత్రి గణేష్ మండప పూజల్లో గ్రేటర్ బీజేపీ నాయకుడు దినేష్ యాదవ్


జుమ్మెరాత్‌బజార్‌లో..ఆనంద్‌సింగ్ తదితరులు